


అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 09 ఏప్రిల్ 2025 పేజీలు : 04


# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల విశ్వాసం నింపుదాం

**- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్**



తల్లిపాల బ్యాంకు ను ప్రారంభిస్తున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్య కుమార్ యాదవ్



ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఆర్ఓ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం వైద్యం ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఇక్కడ అందించే వైద్యం పట్ల ప్రజలకు విశ్వాసం నింపుదామని వైద్యులకు, వైద్య సిబ్బందికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచించారు. మంగళ వారం అనంతపురం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఆస్పత్రి సూపరిండెండెంట్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు అధ్యక్షతన దాతల ద్వారా ఏర్పాటుచేసిన తల్లిపాల బ్యాంక్, మినరల్ వాటర్ ప్లాంట్, ధన్వంతరి సమావేశ మందిరా లను అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ధన్వంతరి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నాణ్యమైన వైద్య సేవలు ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్నందుకు డాక్టర్లకు వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతిరోజు జిల్లా కేంద్రంలోని వైద్యశాలకు 3వేల పైచిలుకు ఓపీలు వస్తున్నాయి అంటే వైద్యులు, సిబ్బంది కృషి అనిరోచనీయం అని పేర్కొన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో గత మీ నెల నుండి ఇప్పటివరకు 2900 సర్జరీలు నిర్వహించడం ప్రభుత్వ ఆసుపత్రికి ఘనతను చాటుతుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు రాయలసీమ ప్రాంతంలో రెండు అత్యంత వెనుకబడిన జిల్లాగా పేరు గడిచిన అనంతపురం జిల్లాలో తల్లిపాల బ్యాంక్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించిన ఆర్జే స్టీల్స్ యాజమాన్యానికి సప్తగిరి కర్పూరం ఫ్యాక్టరీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు .చిన్నారులకు తల్లిపాల ఆవశ్యకత ఎంతైనా ఉందని అలాంటి తల్లి పాలను మాతృమూర్తుల నుండి సేకరించి వాటిని నిల్వ చేసి అవసరమైన చిన్నారులకు అందించే బృహత్కరమైన కార్యక్రమం ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తల్లిపాల దానం గురించి మహిళలకు అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా వైద్యులను కోరారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల పట్ల ఐ వి ఆర్ ఎస్ సర్వే ద్వారా సర్వే జరుపగా చాలామంది వైద్య సేవల పట్ల సంతోషాన్ని వ్యక్తపరిచారని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో పరిశుభ్రపరచడానికి ఏజెన్సీల నియామకం జరుగుతుందని అందువల్ల కొన్నిచోట్ల శుభ్రతకు సంబంధించిన సమస్యలు తలెత్తుతున్నాయని ప్రస్తుత ఏజెన్సీ లతో ఆస్పత్రి పర్యవేక్షకులు మాట్లాడి పరిశుభ్రత చర్యలు తీసుకోవాలని అదేశించారు.కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో గత ఏడాదికి కన్నా ఈ ఏడాది బడ్జెట్ పెంచామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వ వైద్యశాల, వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు విడతల వారీగా భర్తీ చేస్తున్నామని తెలిపారు.ఆయుష్ పథకం క్రింద కేంద్రంతో మాట్లాడి మరిన్ని నిధులు రాష్టానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతపురం సూపర్ స్పెషాలిటీలో లభించే వైద్య సేవలు గురించి విస్తృత ప్రచారం కల్పించాలని ఇతర రాష్ట్రాల చెందిన రోగులు అనంతపురం సూపర్ స్పెషాలిటీలో వైద్యం పొంది పూర్తిస్థాయి సంతృప్తిని వ్యక్తం చేయడం సంతోషకరమని అన్నారు. అనంతరం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తల్లిపాల బ్యాంకు ఏర్పాటుకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు .ఇతర జిల్లా ల ఆసుపత్రి తో పోల్చి చూస్తే అనంతపురం ఆస్పత్రిలో వైద్య సేవలు మరింత మెరుగుగా ఉన్నాయని వైద్యులు వైద్య సిబ్బంది ఈ విషయంలో మంచి కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా మరిన్ని నిధులు ఆసుపత్రి అభివృద్ధి కోసం తీసుకువస్తామని, రూ. 70 లక్షల రూపాయల ఎంపీ నిధులతో రోగి సహాయకులు విశ్రాంతి తీసుకోవడానికి విశ్రాంతి ధామం నిర్మిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు అవసరమైన వసతుల గురించి ఆసుపత్రి అడ్మినిస్ట్రేటివ్ అధికారి మల్లికార్జున రెడ్డి మంత్రికి విన్నవించారు. తొలుత అసుపత్రి అవరణ లో మంత్రి, ఎంపి మొక్కలు నాటారు. తదనంతరం అర్జా స్టీల్స్ ప్రతినిది నరేంద్ర, సప్తగిరి క్యాంపస్ ప్రతినిధి హనీఫ్ లను మంత్రి ఎంపీలు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివనారాయణ శర్మ,అడిషనల్ డీఎంఈ రఘునందన్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ.భ్రమరాంబా దేవి, డిసిహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్, ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంవో డా.రామకృష్ణయ్య డిప్యూటీఆర్ఎంఓ సద్దల హేమలత వివిధ విభాగ అధిపతులు నర్సింగ్ సూపరింటెండెంట్ లు వైద్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

**జిజిహెచ్ లో అధికారిక కార్యక్రమానికి హాజరుకాని ఎమ్మెల్యే**

అనంతపురం ప్రభుత్వ అసుపత్రి లో నిర్వహించిన అధికారిక కార్యక్రమానికి అనంతపురం అర్బన్ ఎమ్యెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ హాజరు కాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

# తొలుత నియంత్రించి.. చివరకు చేతులెత్తేసి..

**- మాజీ సీఎం జగన్ పర్యటనలో బయటపడ్డ భద్రత వైఫల్యం - హెలీ క్యాప్టర్ డ్యామేజీతో రోడ్డు మార్గానే తిరుగు ప్రయాణం**

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి రామగిరి మంలం పాపిరెడ్డి పల్లి పర్యటనలో పోలీసులు తొలుత కట్టుదిట్టంగా పార్టీ శ్రేణులను నియంత్రించినప్పటికీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేరుకున్న సమయానికి చేతులెత్తేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త కురుబ లింగమయ్య టిడిపి నేతల చేతిలో హత్యకు గురి కావడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి మాజీ ముఖ్యమంత్రి వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం విచ్చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాక సందర్భంగా పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి రావాలని, ఆ పార్టీ రాప్తాడు నియోజకవర్గ సమన్వయ కర్త తోపదుర్తిప్రకాష్‌రెడ్డితోపాటు ఉమ్మడి జిల్లాల నేతలు పార్టీ శ్రేణులకు పిలుపునివ్వడంతో వేలాది మంది పార్టీ శ్రేణులు, అభిమానులు, నేతలు మంగళవారం పాపిరెడ్డిపల్లికి చేరుకున్నారు. తొలుత ఎన్ఎస్ గేట్ వద్ద పోలీసులు వాహనాలను నియంత్రించేందుకు ప్రయత్నించగా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అక్కడికి చేరుకుని మీరే అనుమతులు ఇచ్చి, మీరే వాహనాలను వెళ్లకుండా నియంత్రిస్తే ఎలా అంటూ పోలీసులతో వాగ్వివాదం చేసి, దగ్గరుండి వాహనాలను పాపిరెడ్డిపల్లికి పంపించారు. కుంటిమద్ది దాటిన తర్వాత పోలీసులు ముఖ్య నేతల వాహనాలకు మాత్రమే అనుమతించి మిగిలిన వాహనాలను అక్కడే ఆపివేశారు. దీంతో వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి వెంట వెళ్లిన పదుల సంఖ్యల వాహనాలతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వాహనాల్లో వచ్చిన ప్రజా ప్రతినిధులు, నేతలు, పార్టీ శ్రేణులు కాలి నడకన హెలీప్యాడ్ వద్దకు చేరుకున్నారు. హెలీప్యాడ్ వద్ద మూడంచల భద్రత వ్యవస్థను డిఎస్పీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ముఖ్యనేతలను మాత్రమే తొలుత హెలీప్యాడ్ ప్రాంగణంలోకి అనుమతించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హెలీక్యాప్టర్ ద్వారా హెలీప్యాడ్ ప్రాంగణానికి చేరుకోగానే ఒక్కసారిగా పార్టీ శ్రేణులు, అభిమానులు బారికేడ్లను ధ్వంసం చేసుకుని హెలీప్యాడ్‌లోకి వందల మంది ఒక్కసారిగా చొచ్చుకెళ్లారు. దీంతో హెలీక్యాప్టర్ నుంచి వైఎస్ .జగన్‌మోహన్‌రెడ్డి దిగేందుకు కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడింది. అభిమానుల తోపులాట మధ్య వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక వాహనం ద్వారా పాపిరెడ్డిపల్లిలోని లింగమయ్య నివాసానికి రోడ్డు మార్గాన చేరుకున్నారు. కురుబ లింగమయ్య నివాసం బయట వాహనం దిగి కాంపౌండ్‌లోకి వచ్చే సమయంలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అక్కడ సైతం అభిమానులను, పార్టీ శ్రేణులను పోలీసులు కట్టడి చేయలేకపోవడంతో పెద్ద ఎత్తున యువకులు జగన్‌ను చుట్టుముట్టారు. కొన్ని నిమిషాలపాటు రోప్ పార్టీతోపాటు పోలీసులు ఎవరూ జగన్ చుట్టూ లేకపోవడంతో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముందుకెళ్లలేని పరిస్థితి లేకపోవడంతో అక్కడే నిలిచిపోయారు. రోప్‌పార్టీ అక్కడకు చేరుకుని వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కురుబ లింగమయ్య నివాసంలోకి తీసుకెళ్లారు. కురుబ లింగమయ్య కుటుంబీకులను పరామర్శించిన అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అరగంటకు పైగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ వైఖరి, కొందరి పోలీసుల ఏకపక్ష విధానాలను ఎండగట్టారు. అక్కడి నుంచి తిరిగి బెంగుళూరుకు హెలీక్యాప్టర్‌లో వెళ్లేందుకు జగన్ ప్రయత్నించారు. అయితే అంతకు ముందు జరిగిన తోపులాటలో హెలీక్యాప్టర్‌కు కొంత మేర డ్యామేజీ కావడంతో హెలీక్యాప్టర్ అప్పటికే అక్కడి నుంచి వెళ్లి పోవడంతో రోడ్డు మార్గం ద్వారానే వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బెంగుళూరుకు వెళ్లాల్సి వచ్చింది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలో పోలీసు బందోబస్తు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసినప్పటికీ వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత పోలీసులు అంత మంది ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో పార్టీ నేతలను నియంత్రించలేకపోవడంతో జగన్ భద్రతపై పార్టీ నేతలు ఆందోళన చెందాల్సిన భావన ఏర్పడింది. అయితే సత్యసాయి జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో మాజీ సీఎం వైఎస్.జగన్ పర్యటనకు పూర్తి స్థాయిలో భద్రతను ఏర్పాటు చేసినప్పటికీ పార్టీ నేతలను వేలాది మందిని తమ ఆంక్షలను పక్కన పెట్టి సమీకరించడంతో సమస్య తలెత్తిందని, అయినప్పటికీ పోలీసులు సమన్వయంతో వ్యవహరించారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏది ఏమైనా పోలీసుల నిస్తేజం, వైసిపి శ్రేణుల అత్యుత్సాహంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి భద్రత లోపం స్పష్టంగా కనిపించింది.



దెబ్బతిన్న హెలీక్యాప్టర్



హెలీ ప్యాడ్‌లో చుట్టుముట్టిన అభిమానుల మధ్య వైఎస్.జగన్



వాహనాలను అడ్డుకుంటున్న పోలీసులు



వాహనాలు అడ్డుకోవడంతో నడిచి వెళ్తున్న డిప్యూటీ మేయర్, వైసిపి నేతలు



హెలీప్యాడ్ వద్ద పార్టీ శ్రేణులను నియంత్రిస్తున్న పోలీసులు

# ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికలతో ప్రజల వద్దకే పరిపాలన

**- హంద్రీనీవా ప్రాజెక్టుకు రూ.3,800 కోట్ల చారిత్రక కేటాయింపు**
**- 70 రోజుల్లో హంద్రీనీవా పూర్తి లక్ష్యం - రైతులకు నీటి ఇబ్బందులు తొలగించేందుకు కృషి**
**-ఉరవకొండ అభివృద్ధి నా బాధ్యత - ఎక్కడ ఉన్నా పనులు ఆగవు**
**- ప్రతి మండలంలో ప్రజల కోసం ప్రత్యేక వేదిక - అర్జీ ఇచ్చిన వెంటనే పరిష్కారానికి చర్యలు**
**- రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులశాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్**




ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

**అనంతపురం, ఏప్రిల్ 08 ప్రభాతవార్త**

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మండల స్థాయిలో ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి, ప్రజల నుంచి పెద్ద ఎత్తున వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మొక్కను నాటి, రూఫ్‌టాప్ రైన్‌వాటర్ హార్వెస్టింగ్ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ప్రజలతో ఆప్యాయంగా మమేకమవుతూ వారి సమస్యలను స్వయంగా విన్నారు. "అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎక్కువ కాలం గడిపిన తరువాత ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూడాలనే తపనతో ఈ కార్యక్రమాన్ని రూపొందించాం. మీలో ఒకడిగా 30 ఏళ్లుగా పనిచేస్తున్న నేను మీ రుణం తీర్చుకోవడం నా బాధ్యతగా భావిస్తున్నా," రాష్ట్రానికి మంత్రినైనా జిల్లాకు, నియోజకవర్గానికి మొదటి కూలీగానే పనిచేస్తాను" అని అన్నారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితిపై ప్రస్తావిస్తూ, "ప్రస్తుతం రాష్ట్రం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోంది. వచ్చే ఆదాయంతో ప్రభుత్వ జీతాలు, పాత అప్పులు, వడ్డీలు చెల్లించడానికే సరిపోతోంది. పాఠశాలలు, ఆసుపత్రులు నడపడానికి, మధ్యాహ్న భోజన పథకం వంటి ఆపలేని పథకాలకు అప్పులపై ఆధారపడాల్సి వస్తోంది" అని వివరించారు. హంద్రీనీవా కాలువ ప్రాజెక్ట్‌పై మాట్లాడుతూ, రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనటువంటి విధంగా రూ.3,800 కోట్లు కేటాయించామని తెలిపారు. కేవలం బడ్జెట్ కేటాయించడమే కాక, రెండో రోజు నుంచే పనులు ప్రారంభించామన్నారు. ఇప్పటికే 10 శాతం పనులు పూర్తి అయ్యాయని, 70 రోజుల్లో హంద్రీనీవా పనులు పూర్తిచేసే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని పేర్కొన్నారు. "రైతులకు నీళ్లు ఇవ్వగలిగితే వాళ్లు ముందుకెళ్తారు. అదే నా బాధ్యత. ఎక్కడ ఉన్నా ఉరవకొండ అభివృద్ధి కోసం నా కృషి కొనసాగుతుంది," అని స్పష్టంగా చెప్పారు. హంద్రీనీవా కాలువ కింద డబ్బులు రానటువంటి రైతులకు 50 కోట్ల రూపాయలను విడుదల చేసినట్టు చెప్పారు. కాలువలు తవ్వేందుకు భూ సేకరణ కోసం అదనంగా రూ.30 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. వజ్రకరూరు మండలంలో కూడా కాలువ పనులకు నిధులు కేటాయించామన్నారు. విడపనకల్లు నుంచి గడేకల్లుకు వెళ్లే రోడ్డు నిర్మాణం త్వరలో ప్రారంభం కాబోతుందని పేర్కొన్నారు. " ఏ ఒక్క పని కూడా ఆగదంటూ, నియోజకవర్గ రుణం తీర్చుకునేందుకు నిరంతరం పనిచేస్తాను," అన్నారు. ప్రతి సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధులు కేటాయించామని తెలిపారు. ఉరవకొండలో వివిధ కులాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నిధులను కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. వాల్మీకి, కురుబ, ఎస్సీ, మైనార్టీ కమ్యూనిటీ హాల్స్ కు 50 లక్షల రూపాయలు, యాదవుల కమ్యూనిటీ హాల్ కి 30 లక్షల రూపాయలు, బలిజ సామాజిక వర్గానికి కూడా నిధులు కేటాయించినట్లు చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక గురించి మాట్లాడుతూ, "ప్రతి అర్జీని నమోదు చేసి రసీదు ఇస్తారు, కంప్యూటర్లో ఎంట్రీ చేస్తారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన తర్వాత అధికారులు స్థానికంగా విచారణ చేసి సమస్యలను పరిష్కరిస్తారు. పరిష్కారం అయిన సమస్యలు, పరిష్కరించాల్సిన సమస్యలపై తాను వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేస్తానని" హామీ ఇచ్చారు. "పరిష్కారం కాకపోయినా,

మిగతా 2లో..

# చావు ఇంటికి పరామర్శకు వచ్చి.. జేజేలు కొట్టించుకుంటున్నాడు

**- నువ్వు నవ్వుతున్నావో.. ఏడుస్తున్నావో అర్థం కావడం లేదు**
**- మేము అనుకుని ఉంటే ఇక్కడ అడుగు కూడా పెట్టలేవ్**
**- జగన్ పర్యటనపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం**
**- నన్ను, నా కుమారున్ని టార్గెట్ చేయడానికే జగన్ వచ్చాడు**
**- రామగిరిలో కాదు.. పులివెందులలోని బాత్ రూముల్లోనే ఆయుధాలుంటాయి**
**- పోలీసులపై జగన్ వ్యాఖ్యలు ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం**
**- జిల్లా ఎస్పీతో పాటు పోలీసులు ఇప్పటికైనా స్పందించాలి**



ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

చావు ఇంటికి పరామర్శకు వచ్చి... వెకిలి నవ్వులు నవ్వుతూ... ఒక బీసీ కుటుంబాన్ని పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి, ఆయన పార్టీ నేతలు అవమానించారని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి పర్యటనపై ఆమె తీవ్రంగా స్పందించారు. వెంకటాపురంలోని తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ... ఒక అసమర్థుడు.. చేతకాని దద్దమ్మ ప్రకాష్ రెడ్డి మాటలు విని జగన్ రెడ్డి ఇక్కడికి వచ్చి పచ్చి అబద్ధాలు చెప్పి వెళ్లారని విమర్శలు చేశారు. అసలు గ్రామంలో ఏం జరిగింది, ఎలా జరిగిందన్నది తెలుసుకోకుండా.. ప్రకాష్ రెడ్డి రాసిచ్చిన స్క్రిప్ట్ చదివేందుకు బెంగళూరు నుంచి జగన్ వచ్చాడని ఆమె ధ్వజమెత్తారు. ఇక్కడ కర్రలతో దాడి జరిగితే.. కొడవండ్లు, రాళ్లు, రాడ్లు అంటూ జగన్ పచ్చి అబద్ధాలు చెప్పారన్నారు. అలాంటి ఆయుధాలు పులివెందులలోని బాత్ రూముల్లో చంపడానికి ఉపయోగిస్తారు కానీ.. రామగిరిలో అలాంటివి ఉండవన్నారు. పాపిరెడ్డి పల్లిలో జరిగిన ఘటన విషయంలో అందరికన్నా ఎక్కువ బాధ కలిగింది మాకేనని.. అయితే ఇప్పటివరకు ఆ కుటుంబాన్ని వైసిపి నాయకులు ఎవరూ పరామర్శించలేదన్నారు. ప్రకాష్ రెడ్డి వెళ్లడానికి చేతకాక జగన్ రెడ్డిని పిలిపించాడని విమర్శలు చేశారు. తాము అనుకొని ఉంటే జగన్ రెడ్డి ఇక్కడ అడుగు కూడా పెట్టలేడని పరిటాల సునీత అన్నారు. ఇక్కడ జగన్ రెడ్డి నాతో పాటు నా కుమారున్ని టార్గెట్ చేయడానికే వచ్చారన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు గురించి కూడా ఆయన మాట్లాడిన మాటల మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు గురించి, మా గురించి మాట్లాడే స్థాయి జగన్‌కు లేదన్నారు. మీ సొంత చిన్నాన్నను చంపితే... న్యాయం చేయాలని మీ చెల్లెలు వేడుకున్నా.. నువ్వు పట్టించుకోలేదన్నారు. ఇంట్లో తల్లికి చెల్లెళ్లకు న్యాయం చేయలేని నువ్వు లింగమయ్య కుటుంబానికి ఏం న్యాయం చేస్తావని ప్రశ్నించారు. గతంలో తన భర్త పరిటాల రవీంద్రపై కేసులు పెట్టించి ఆయన పులివెందులకు వెళితే వాహనాలు తనిఖీ చేయించి అడ్డుకున్నారని గుర్తు చేశారు. మీ తండ్రి అలాంటి పనులు చేసినా మేము ఎక్కడా నిన్ను అడ్డుకునే ప్రయత్నం చేయలేదని సునీత అన్నారు. అయినప్పటికీ నన్ను నా కొడుకును టార్గెట్ చేశారని ధ్వజమెత్తారు. అసలు నువ్వు పాపిరెడ్డిపల్లికి ఒక బాధిత కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చావా లేక మీ కార్యకర్తల చేత జేజేలు కొట్టించుకునేందుకు వచ్చావా అంటూ నిలదీశారు. మొత్తం జిల్లాలో ఉన్న మాజీ ఎమ్మెల్యేలందర్నీ పిలిపించి.. సెల్ఫీలు, షోలు చేసుకున్నారని విమర్శలు చేశారు. చావు ఇంటికి వెళ్లి దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఎలా పరామర్శించాలో కూడా జగన్ రెడ్డికి తెలియడం లేదన్నారు. ఆయన చుట్టూ ఉన్న మాజీ ఎమ్మెల్యేలు ఆ కుటుంబాన్ని చూసి నవ్వుతూ మాట్లాడుకుంటున్నారని విమర్శలు చేశారు. అసలు జగన్ నవ్వుతున్నాడో ఏడుస్తున్నాడో కూడా తెలియని పరిస్థితి అక్కడ కనిపించిందన్నారు. లింగమయ్య కుటుంబానికి మీరు ఏం న్యాయం చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గ్రామాలకు వచ్చి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని గతంలో హెచ్చరించినా జగన్ అదే పని చేసి వెళ్లాడని సునీత అన్నారు. ఎంపీపీ ఎన్నిక గురించి

మిగతా 2లో..

# పన్ను చెల్లింపు 5శాతం రాయితీకి అనూహ్య స్పందన

**- ఒకటిన్నర రోజుకు రూ.కోటి యాభైలక్షలు పన్ను వసూలు - కమిషనర్ సహకారంతో ఫలిస్తున్న 'రెవెన్యూ' కృషి**



పన్ను చెల్లించేందుకు క్యూలో నిలుచున్న ప్రజలు

**అనంతపురం ఏప్రిల్ 08 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) సంబంధించి పన్ను ఒకే సారి చెల్లించేవారికి 5శాతం రాయితీ కల్పిస్తూ జిఓ జారీ చేసిన ఒకటిన్న రోజులోనే రూ.కోటి యాభై లక్షలు పన్ను వసూలైంది. కమిషనర్ బి.బాలస్వామి ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ అడ్మిన్‌లు సోషల్‌మీడియా, వాట్సప్ గ్రూప్‌లలో ప్రచారం ముమ్మరం చేయడంతో పాటు ప త్రికలు ద్వారా నగరప్రజల్లోకి వేగంగా చొచ్చుకెళ్లింది. దీంతో ఈ నెల 7న మధ్యాహ్నం నుంచి కౌంటర్లు పనిచేయడం ప్రారంభించగా అర్థ రోజులోనే రూ.50లక్షలు వసూలు కావడం, ఈ నెల 8న కోటి రూపాయలు రావడం చూస్తే ప్రజల్లో అనూహ్య స్పందన లభించిందని చెప్పవచ్చు. ఈ గడువు ఈ నెలాఖరు వరకు వున్నప్పటికీ నగరప్రజలు తమ ఇంటిపన్ను, నీటి పన్ను ఖాళీ స్థల పన్ను సకాలంలో చెల్లించేందుకు బారులు తీరడం చూస్తే అధికారయంత్రం ఏ స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారన్నది మనకు స్పష్టంగా అర్థమౌతుంది. సచివాలయాల పరిధిలో ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు నిర్దిష్టమైన ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు వెళ్లడానికి రెవెన్యూ అధికారులు సమయాత్తమౌతున్నారు. ఏది ఏమైనప్పటికీ గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ 5శాతం రాయితీకి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కౌంటర్ల వద్ద క్యూలో వేచి వుండి పన్ను చెల్లించడం అభినందనీయం.

# కియా పరిశ్రమలో భారీ చోరీ..

**- 900 కియా కార్ల ఇంజన్లు చోరీ?**
**- ఆలస్యంగా వెలుగులోకి - ఇది మాజీ ఉద్యోగుల పనేనా**

**అనంతపురం, ఏప్రిల్ 8, ప్రభాత వార్త బ్యూరో**




సత్యసాయి జిల్లా పెనుగొండ మండలం యర్రమంచి పంచాయతీ పరిధిలో ఉన్న కియా పరిశ్రమలో సుమారు 900 కార్ల ఇంజిన్లు మాయమయ్యాయి. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మార్చి 19న ఈ ఘటనపై కియా యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ దర్యాప్తు చేస్తోంది. కియా పరిశ్రమకు కంటైనర్ల ద్వారా కార్ల ఇంజిన్లు వస్తుంటాయి. ఈ క్రమంలో చోరీ జరిగిందా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.గత నెల 19నే ఈ విషయాన్ని గుర్తించిన కియా ప్లాంట్ యాజమాన్యం పోలీసులకు అనధికారికంగా ఫిర్యాదు చేసింది. ఈ వ్యవహారం బయటపడితే పరువు పోతుందని భావించి ఇలా చేసింది. అయితే అధికారికంగా ఫిర్యాదు చేయకుండా తాము దర్యాప్తు చేయడం కష్టమవుతుందని పోలీసులు వారికి తేల్చిచెప్పడంతో ఆ తర్వాత అధికారికంగానే ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు చురుగ్గా దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో సంస్థ మాజీ ఉద్యోగులే వీటిని ఎత్తుకెళ్లి ఉంటారని తేలింది. దీంతో వారి కోసం గాలింపు చేపట్టారు.

# ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం నూతన కమిటీ నియామకం

- నగరంలో పెద్దఎత్తున బైక్ ర్యాలీ




సమావేశంలో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

నగరంలోని రుద్రంపేట వాల్మీకి భవన్‌లో ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూడేరు మండల యూత్ వింగ్ అధ్యక్షులుగా వీర బ్రహ్మయ్య, నగర యూత్ వింగ్ ప్రధాన కార్యదర్శులుగా బోయరవి, వేణుగోపాల్‌ను, నియమిస్తూ కోర్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం ఎన్నుకోబడిన సభ్యులకు జిల్లా అధ్యక్షుడు మాధవయ్య, ఉమ్మడి అనంతపురం జిల్లా యూత్ అధ్యక్షుడు క్రాంతి కుమార్ నియామక పత్రాలు అందజేశారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన యువకులు, వాల్మీకి నాయకులు నగరంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి సంగమేశ్ సర్కిల్‌లోని వాల్మీకి విగ్రహం వద్దకు చేరుకొని పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కేశవ, నగర అధ్యక్షులు కుల్లాయప్ప, ప్రధాన కార్యదర్శి ముత్యాలు, బుక్కరాయసముద్రం అధ్యక్షులు ఆదినారాయణ, వాల్మీకి యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన భవనంకు ఓవర్సీస్ బ్యాంక్




విద్యుత్ నగర్ సర్కిల్‌లో ఓవర్సీస్ బ్యాంక్ నూతన భవనం

**అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

నగరంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ హౌసింగ్ బోర్డు నుంచి విద్యుత్ నగర్ సర్కిల్‌లో కల నూతన భవనంకు మార్చినట్లు బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మా బ్యాంకు ఖాతాదారులందరికీ ఇంకా మెరుగైన సేవలు అందించడానికి విశాల ప్రాంగణమునకు బ్యాంకును నూతన ప్రాంగణమునకు మార్చామని తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో స్థానిక చీఫ్ మేనేజర్ అనీష్ మాట్లాడుతూ.. ఖాతాదారులందరు నేటి నుంచి బ్యాంకు కార్యకలాపముల కొరకు నూతన ప్రాంగణమునకు రావలసినదిగా తెలియజేశారు. ఈ కార్యక్రమునకు బ్యాంకు ఖాతాదారులు విరివిగా పాల్గొన్నారు.

# వాల్మీకులకు ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

- ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకి యూత్ వింగ్ అధ్యక్షుడు ఎ.క్రాంతి కుమార్

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



ఎ.క్రాంతి కుమార్

ఎన్నికలకు ముందు వాల్మీకులకు ఇచ్చిన మాటను ఎన్డీఏ కూటమి నిలబెట్టుకొని వాల్మీకుల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ఏపీ వాల్మీకి బోయ సంఘం ఉమ్మడి అనంతపురం జిల్లా యూత్ వింగ్ అధ్యక్షుడు ఏ.క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు వాల్మీకి బోయలను ఎస్టీలుగా పరిగణిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వాల్మీకులపే మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఎస్టీలుగా చేరుస్తామని ఇచ్చిన హామీని నమ్మి వాల్మీకి బోయలు ఎన్డీఏ కూటమికి అండగా నిలబడ్డారన్నారు. అనంతరం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాల్మీకి బోయల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ అంశం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందని మాట మారుస్తూ వాల్మీకి బోయలను దగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా రాష్ట్రంలో ప్రాంతీయ వివక్ష తొలగించి వాల్మీకి బోయలను గిరిజన తెగల జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రత్యేక అలంకరణలో కొండ కింద సుంకలమ్మ

**గార్లదిన్నె ఏప్రిల్ 08ప్రభాతవార్త**



గార్లదిన్నె మండలంలోని కల్లూరు గ్రామము నందు వెలసిన కొండకింద సుంకలమ్మ దేవాలయం నందు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్లూరు ప్రజలు అందరు విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తాధులకు తీర్థప్రసాదాలు, అన్నదానం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు ఈభూది సుంకన్న, ముగ్గు జమ్మన్న,ఇభూది రెడ్డెన్, తాటికొండ ఆంజినేయులు పాల్గొన్నారు.

# జగన్ పర్యటనలో పాల్గొన్న దాసరి వెంకట రమణ

**శింగనమల, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



వైఎస్ జగన్ పర్యటనలో దాసరి వెంకట రమణ

రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి కురువ లింగ మయ్య కుటుంబాన్ని పరామర్శిం చేందుకు వచ్చిన వైఎస్ఆర్‌సిపి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు ప్రత్యేక వాహనంలో మండల పరిధిలోని నాగలగుడ్డం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకులు దాసరి వెంకటరమణ తన అనుచరులతో కలిసి వెళ్లారు. అయితే మధ్యలో పోలీసులు అడ్డగించినప్పటికీ కాలి నడకన వెళ్లి పర్యటనలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

# చలివేంద్రం ప్రారంభం

**బుక్కరాయసముద్రం, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



ఎస్ ఎస్ వి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో మంగళవారం ఎస్ ఎస్ వి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో చలివేంద్రమును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సింగనమల నియోజకవర్గం బుక్కరాయ సముద్రం గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రానికి వివిధ పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు ఈ కార్యక్రమంలోవస్తున్న ప్రజలకు వేసవి కాలంలో దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సాకే మునీంద్ర, ఎర్రి స్వామి, మునిరాజు, సుధా, నాగేష్, మధు, బాబా తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోడ్డు శివాలయం పునర్నిర్మాణంకి నా వంతు సహకరిస్తా

- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అధికారులకు హామీ



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న ఆలయ ఈఓ శోభ

**అనంతపురం అర్బన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

అనంతపురం నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయం పునర్నిర్మాణంకి తన వంతు సహకారం అందిస్తానని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఆలయ ఇన్ ఛార్జి ఈఓ శోభ ఎమ్మెల్యేతో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలయ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ప్రస్తుతం పునర్నిర్మాణం కోసం దేవాదాయ శాఖ డిప్యూటీ ఇంజనీర్ రూ.4.50కోట్లతో అంచనాలు సిద్ధం చేశారని ఎమ్మెల్యే దృష్టికి ఈఓ తీసుకెళ్లారు. ఆలయ నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ పనులకు సంబంధించి దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో చర్చించి.. నిధులను త్వరగా మంజూరు చేయించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన అంశాన్ని దేవాదాయశాఖ మంత్రి దృష్టికి కెళ్లి.. నిధులు వచ్చే చూస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్తమండలి సభ్యులు దాడి శ్రీనివాసులు చౌదరి, నరేంద్ర చౌదరి, జి.జే. వేణు, ఎర్రిస్వామి తదితరులు పాల్గొన్నారు.

# డిఇఓకు కృతజ్ఞతలు తెలిపిన ఎపిటిఎఫ్ నేతలు



జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబుని సన్మానిస్తున్న ఏపీటీఎఫ్

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

ఇటీవల జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, పదవ తరగతి స్పాట్ వాల్యుయేషన్, అనేక ఉపాధ్యాయ సమస్యలను సమర్థవంతంగా సకాలంలో చొరవ చూపి పరిష్కరిస్తున్న డిఈఓ.ప్రసాద్‌బాబుని ఏపీటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ రాష్ట్ర కార్యదర్శి జి.పాతిరెడ్డి రాష్ట్ర పూర్వ కార్యదర్శి బి.నర్సింహులు ఉపాధ్యాయ సంపాదకులు నరేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్లు వెంకటరమణ, జిల్లా ఆడిట్ కన్వీనర్ వన్నప్ప, జిల్లా నాయకులు గురురాజు, రామ్మోహన్, ఖాజా, బాషా, శ్రీవర్ధన్, చక్రిధర్, రాజశేఖర్, మూర్తి, శివ, వెంకటేశ్వర్లు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయం నివారణకు చర్యలు

- ఏపిఎస్పీడీసీఎల్ ఏఈ మధుసూదన్ వెల్లడి

**పామిడి, ఏప్రిల్ 08 ప్రభాతవవార్త**



ఏఈ మధుసూదన్

పట్టణంలో విధ్యుత్ అంతరాయం నివారణకు చర్యలు తీసుకుంటున్నామని అందులోబాగమే పలుచోట్ల విధ్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను నెలకొల్పటం జరుగుతుందని ఏపిఎస్పీడీసీఎల్ ఏఈ మధు సూదన్ పేర్కొన్నారు. పామిడి పట్టణానికి 8 విధ్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరైనట్లు ఏపిఎస్పీ డీసీఎల్ ఏఈ మధుసూదన్ మంగళవారం 'ప్రభాతవార్త' ద్వార తెలియజేశారు. భవిష్యత్తులో విధ్యుత్ సమస్యలు ఉత్పన్నం కాకుండా నిరంతర విధ్యుత్‌ను అందించటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. విధ్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలుగ కూడదన్న ఉద్దేశ్యంతో టీచర్స్, గుప్తా కాలనీలు, ఎద్దులపల్లిరోడ్డు, శ్రీ దత్తాత్రేయ, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ భోగేశ్వరస్వామి, పామిడిమ్మ దేవాలయాల ప్రాంతాలు, ట్రాన్స్‌-కో కార్యాలయం సమీపంలో త్వరలోనే విధ్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయటం జరుగుతుందని ఏఈ మధుసూదన్ వెల్లడించారు.

# మంత్రికి వినతుల వెల్లువ

**అనంతపురం వైద్యం ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో తల్లిపాల బ్యాంకు ప్రారంభించడానికి విచ్చేసిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కు వినతుల వెల్లువెత్తాయి. ఏపీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ మెడికల్ సర్వీస్ అసోసియేషన్( ఏపి హంస) ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కారం కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్గా అసోసియేషన్ కార్యదర్శి వేణుగోపాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము గుర్తింపు పొందిన వైద్య ఆరోగ్యశాఖలోని ఎ.పి. హంస అసోసియేషన్ కు కార్యాలయం కోసం సర్వజన వైద్యశాల లో ఒక రూమును కేటాయించాలని, 143 జి. ఓను రద్దుచేయాలి. బదిలీలపైన వెళ్ళిన ఉద్యోగులను పూర్వపు స్థానాలకు పంపాలని, ఎఫ్.ఆర్.యస్. నుండి ఫీల్డ సిబ్బందిని మినహాయించాలని, ప్రమోషన్ ఛానల్ లేని ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ లకు ఎల్.టి. గ్రేడ్1 పోస్టులను మంజూరు చేయాలని, ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ నామినిక్లేచర్ ను మార్చాలని, ప్రతి పి.హెచ్.సి. లలో 4వ స్టాఫ్ నర్సు పోస్టును మంజూరు చేయాలని, సర్వజన వైద్యశాలలో ఉన్న సిబ్బంది కొరతను తీర్చి పడకల సంఖ్యకు అనుగుణంగా సిబ్బందిని నియమించాలని, వైద్య ఆరోగ్యశాఖలోని ఉద్యోగులకు సాధారణ బదిలీలు చేపట్టాలని, ఇన్సర్వీసులో ఇన్ టెస్టిఫైడ్ స్టాఫ్ నర్స్ ట్రైనింగ్ అయిన ఎంపిహెచ్ ఏ లకు వార్డ్ సచివాలయం ఏఎన్ ఎం గ్రేడ్ 3లకు వెంటనే స్టాఫ్ నర్సుగా పదోన్నతి కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా మంత్రి వారి డిమాండ్ల పట్ల సానుకూలతతో స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు అసోసియేషన్ నాయకులు తెలిపారు.

# సోషల్ మీడియా జరుగుతున్న ప్రచారం అవాస్తవం

- వైసీపీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి

**పామిడి, ఏప్రిల్ 08 ప్రభాతవార్త**



నాగూర్ ఈశ్వర్‌రెడ్డి

జననేత జగన్ సభలకు జనాలు స్వచ్ఛందగా తరలివస్తుండటం జగమెరిగిన సత్యం అని వైసీపీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. రాప్తాడు మండలం పాపిరెడ్డిపల్లిలో వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి పర్యటనను పురష్కరించు కుని తరలిచ్చిన జనానికి డబ్బులిస్తున్నట్లు నాపై ఎన్డీఏ కూటమి నాయకులు చేస్తున్న ప్రచారం అవాస్తవమని మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావశంలో ఆపార్టీ పట్టణ కన్వీనర్ నాగూర్ ఈశ్వర్‌రెడ్డి తెలియజేశారు. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని ఇచ్చన హామీలను నెరవ్చేలేక పాలకులు ప్రజాభ్యున్నతిని గాలికొదిలారని ఆరోపించారు. పాపిరెడ్డిపల్లి జగన్ పర్యటనలో బాగంగా అక్కడికి మాపార్టీ శ్రేణులతో మమేకమై జనం స్వచ్ఛందంగా తరలివచ్చారని ఈక్రమంలో నేను వెళ్ళిన వాహనంలో కాకుండా మరో వాహనంలో ప్రయానించాలన్న ఉద్దేశ్యంతో వాహనానికి డీజల్ వేయించుకోవాలంటూ డ్రైవర్‌కు డబ్బులిస్తుండగా కొందరు అధికారపార్టీకి చెందిన వక్తులు వీడియో తీసి సోషల్ మీడియాలో వచ్చిన జనాలకు డబ్బు లిస్తున్నట్లు అవాస్తవాలను ప్రచారం చేయటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి పాలకులు ప్రజలకిచ్చన హామీలను నెరవేరుస్తూ వారి సంక్షేమానికి పాటుపడాలని లేనిపక్షంలో ప్రజాక్షేత్రంలో పతనం తప్పదని నాగూర్ ఈశ్వర్‌రెడ్డి హెచ్చరించారు.

# సిసిఎస్ బిల్లును ఉపసంహరించాల్సిందే

-కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ విధానాలతో పెనుప్రమాదం

-పెన్షనర్లకు విఘాతం కల్గించే ద్వంద వైఖరిపై పోరాడుదాం

-రౌండ్‌టేబుల్ సమావేశంలో పలువురు వక్తలు పిలుపు




పెన్షనర్ల సంఘం రౌండ్‌టైబుల్ సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**అనంతపురం ఏప్రిల్ 08 ప్రభాతవార్త**

సిసిఎస్ బిల్లును ఉపహరించాల్సిందేనని, కేంద్ర ప్రభుత్వం నియంతృత్వ విధానాలతో పెనుప్రమాదమని, పెన్షనర్లకు విఘాతం కల్గించే ద్వంద వైఖరిపై పోరాడాల్సిన తరుణం అసన్నమైందని పెన్షనర్ల సంఘం పిలుపునిచ్చింది. మంగళవారం స్థానిక ఎన్‌జిఓ హోంలో పెన్షనర్ల రౌండ్ టేబుల్ సమావేశం రిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శివప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయి పి.అజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ గత నెల 25న కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల పెన్షన్ రూల్స్‌కు అతి ప్రమాదకరమైన, తీవ్ర నష్టదాయకమైన సవరణలను లోక్‌సభలో ఆర్థిక బిల్లులో భాగంగా ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించిందన్నారు. సిసిఎస్ (పెన్షన్) నిబంధనలు, భారతదేశ కన్సాలిడేటెడ్ ఫండ్ నుంచి పెన్షన్ బాధ్యతలపై ఖర్చు కోసం సిసిఎస్ నియమాలు, సూత్రాల ధృవీకరణ అనే చట్టాన్ని లోక్‌సభ, రాజ్యసభ ఆమోదం వల్ల పెన్షనర్లకు తీవ్ర నష్ట వాటిల్లుతుందన్నారు. ఇప్పటివరకు పె కమిషన్ల సిఫారసులన్నీ పెన్షనర్లకు ఒకే విధంగా వర్తించద్దాయని, మొదటిసారిగా మోడీ ప్రభుత్వం పెన్షనర్లలో వివక్ష చూపడానికి చట్టం ద్వారా ఏకపక్ష అధికారాలను తీసుకుందని ఇది తిరోగమన దశగా అభివర్ణించారు. 50లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మంది పెన్షనర్లకు నష్టం వాటిల్లడమే కాకుండా కోట్లాది మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, బీమా, బ్యాంకు తదితర అన్ని రంగాల ఉద్యోగులకు, పెన్షనర్లకు కూడా ఉరితాడుగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పే కమిషన్ లాభాలు భవిష్యత్‌కు మాత్రమే అంటే పే కమిషనర్ సిఫారసులు అమలైన తేదీ తర్వాత పదవీ విరమణ పొందన ఉద్యోగులకే వర్తించనున్నారు. ఆ తేదీకి ముందు రిటైర్ అయిన పెన్షనర్లకు పెరిగిన వేతన ప్రయోజనాలు వర్తించవన్నారు. విపక్ష పార్టీలు ఈ బిల్లును వ్యతిరేకించి వాకౌట్ చేసినప్పటికీ ఏకపక్షంగా కేంద్ర ప్రభుత్వం బిల్లును ఆమోదించుకోవడం దురా ్మర్గ చర్యగా ఆయన అభివర్ణించారు. సుప్రీంకోర్టు గతంలో పెన్షనర్లను పదవీ విరమణ తేదీ ఆధారంగా వేరుచేయడం అసమంజసమని తీర్పు చెప్పిందన్నారు. పెన ్షనర్ల సంఘం రాష్ట్ర నాయకులు పెద్దన్న గౌడ్, జయరామప్ప, రాజశేఖర్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ సెంట్రల్ సివిల్ సర్వీసెస్ పెన్షన్ రూల్స్ అమలులోకి వచ్చిన జూన్1, 1972 నుంచి అంటే 53 ఏళ్ల వెనుక నుంచి దీనిని అమలు చేయడం ద్వారా చరిత్రను అర్థ శతాబ్దానికి పైగా వెనక్కి తిప్పే దారణమైన చర్యగా అభివర్ణించారు. 70ఏళ్ల పాటు ఉద్యోగులు, పెన్షనర్లు పోరాడి పెన్షన్‌కు సంబంధించి కొన్ని హక్కులను సాధించుకుంటే వాటిని హరించేలా ప్రభుత్వం చర్యలు వున్నాయన్నారు. ఈ దుర్మార్గ చర్యలపై ఐకమత్యంగా ఉద్యోగులు, పెన్షనర్లు పోరాడాల్సిన అవసరం ఆసన్నమైందని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్ర కుమార్, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఉద్యోగ సంఘాల నాయకుడు ఎం.ఎన్.టి.రాజు, నజీర్‌బాషా, పోస్టల్ శాఖ నాయకులు వెంకటప్ప, ఇరిగేషన్ నాగన్న, బ్యాంక్ వలి, సిఐటియు నాయకులు ఆర్.వి.నాయుడు, వెంకటనారాయణ, ముత్తుజా తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలు ఉపసంహరించుకోవాలి



గ్యాస్ సిలెండర్లతో నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

**అనంతపురం ఏప్రిల్ 08 ప్రభాతవార్త**

పెంచిన గ్యాస్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని డిమండ్ చేస్తే సిపిఎం నగర కమిటి ఆధ్వర్యంలో స్థానిక టవర్‌క్లాక్ వద్ద గ్యాస్ సిలెండర్లతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సావిత్రి, నగర కార్యదర్శి రామిరెడ్డిలు మాట్లాడుతూ సామాన్యులు వినియోగించే వంటగ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం రూ.50లు పెంచడం దారణమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు తగ్గుతున్నా కేంద్రం ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. ఇప్పటికే దేశంలో ప్రజలు కొనుగోలు శక్తి పడిపోతున్న దశలో నిత్యాసరమైన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడమంటే సామాన్య ప్రజలపై తీవ్ర భారం మోపడమేనన్నారు. ఈ ధరల పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటనారాయణ, ముత్తూజా, ఇర్ఫాన్, వలి, జీవ, శీనా, ఐద్వా నాయకులు చంద్రకి, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు ప్రజాప్రతినిధుల సమన్వయంతో అభివృద్ధి వేగవంతం

- ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఎంపిడిఓ తేజోష్ణ వెల్లడి
- మండల సాధారణ సర్వసభ్య సమావేశం గందరగోళం



మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో ఎంఈఓ ఎంపీటీసీ సభ్యుడి వాగ్వివాదం

**పామిడి, ఏప్రిల్ 08 ప్రభాతవార్త**

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయం సాధించటం ద్వారనే అభివృద్ధి వేగవంతం అవుతుందని ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, ఎంపిడిఓ తేజోష్ణ, తహశీల్దార్ శ్రీధరమూర్తి పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన ఎంపిడిఓ తేజోష్ణ ఆధ్వర్యంలో మంగళవారం మండల సాధారణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించటానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనావుందనారు. వివిధ శాఖల అధికారులు తమ తమ శాఖల్లో జరిగిన జరుగబోయే అభివృద్ధి కార్యాక్రమాలను వివరిస్తూనే ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలకు సమాదానం ఇచ్చారు. ఇదిలావుండగా మండల పరిదిలోని రామగిరి ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యశిస్తున్న విద్యార్థుల విద్యకు అవసరమైన అనువైన తరగతి గదులు లేకపోవటం తద్వార వంటగదికి వినియోగిస్తున్న రేకుల షెడ్డును తరగతి గదిగా వినియోగిస్తుండటం, కనీస సౌకర్యాలపై ఎంపీటీసీ సభ్యుడు మజ్జిగ రాజశేఖర్ ఎంఈఓ జయనాయక్‌ను ప్రశ్నించారు. దీంతో అక్కడి పాఠశాల పరిస్థితులపై ముందుగా నా దృష్టికి తీసుకురాకుండా పేపర్లలో ఎలా రాయించావని ఎంపీటీసీ సభ్యుడు మజ్జిగ రాజశేఖర్‌పై ఎంఈఓ జయానాయక్‌ను ఆగ్రహం వ్యక్తం చేయగా అందుకు ఎంపీటీసీ సభ్యుడు తాను ఇదే విషయాన్ని పలుమార్లు మండల సర్వసభ్య సమావేశం వేదికగా తెలియజేయటం జరిగిందని దీటుగా సమాదానం ఇవ్వటం తద్వార వారి మద్య వాగ్వివాదం చోటుచేసుకుని అక్కడ కొద్దిసేపు గందరగోళ పరిస్థితి నెలకొనటంతో ఎంపీపీ, ఎంపిడిఓ కలుగజేసుకుని వారిరువురికీ సముదాయించటం గమనార్హం.

# నేడు దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 244 మంది ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు రూ.21.55 లక్షల విలువైన ఉపకరణాలను బుధవారం సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని ఏపీసీ టి.శైలజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చిన్నారి నవనీ ను అభినందించిన అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**



మొక్కలు నాటుతున్న దృశ్యం

ఈరోజు అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట గ్రామం నందు రైతు భరోసా కేంద్రం వద్ద ఏక్ పెడ్ మాకే నామ్ కార్యక్రమాన్ని పి ఎం శ్రీ కేంద్రీయ విద్యాలయలలో మూడవ తరగతి చదువుతున్న చిన్నారి సుంకర నవని ఆధ్వర్యంలో పార్లమెంట్ సభ్యులు అనంత అంబికా లక్ష్మీ నారాయణ చేతుల మీదుగా మొక్కను నాటడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీ గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్క లను నాటి వాటిని సంబంధించిన చిన్నారి నవనీను ఎంపీ గారు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది చిన్న వయసులోనే పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న ఆమెను వారి గురువులను అభినందించడం జరిగింది. ఏక్ మేడ్ మాకీ నామ్ లో భాగంగా ప్రజలంతా తమ తల్లి పేరు మీద మొక్కలు నాటి సంరక్షించడం వల్ల గ్రీన్ అనంతపురం మరియు ఆరోగ్య అనంతపురం ని నిర్మించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్, ఎస్కెయూ ఎంఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మురళీధర్, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం విష్ణు ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో సర్వేలు పూర్తి చేయాలి

- పంచాయతీ కార్యదర్శులకు తెలిపిన ఎంపీడీవో



పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలంలో సకాలంలో ప్రభుత్వ సర్వేలు పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో దివాకర్ తెలియజేశారు. మంగళవారం ఆయన చాంబర్లో పంచాయితీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి వివిధ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ మండలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్వేలను అందరు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో సకాలంలో పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి వెంకటనాయుడు,గ్రేడ్1 పంచాయతీ కార్య దర్శులు యు. హీదయ తుల్లా, అశోక్ బాబు, మహమ్మద్ రఫీ, బాబా ఫక్రుద్దీన్, రవి చంద్ర,శ్రీధర్‌రావు,గ్రేడ్ 5 సచివాలయకార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

# పాపిరెడ్డి పల్లికి తరలి వెళ్లిన వైసీపీ నేతలు



రాచనపల్లి పంచాయతీ నుంచి సర్పంచ్ ఆధ్వర్యంలో తరలి వెళుతున్న నాయకులు కార్యకర్తలు.



వివిధ గ్రామాల నుంచి పాపిరెడ్డికి తరలి వెళుతున్న వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు.

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

వైయస్సార్సీపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా అనంత రూరల్ మండలం లోని పలు గ్రామాలలోని వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో ఆ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

# కట్టకిందపల్లి నుంచి తరలి వెళ్లిన వైసీపీ శ్రేణులు



కట్ట కింద పల్లి నుంచి నీరు గంటి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళుతున్న నాయకులు కార్యకర్తలు

**అనంతపురం రూరల్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త**

వైయస్సార్సీపి అధినేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం పాపిరెడ్డి పల్లి గ్రామానికి విచ్చేస్తున్న సందర్భంగా అనంత రూరల్ మండలం కట్ట కింద పల్లి గ్రామం నుంచి పుట్టపర్తి జిల్లా కార్యదర్శి నీరు గంటి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో ఆ కార్యక్రమానికి తరలి వెళ్లారు.


**In the Court of the Ist Addl. District Judge, ANANTAPURAMU**
**O.S.No: 88/2021**

**Between** :
Kurli Indiramma ...**Plaintiff**
and
Roddam Narsimha Reddy and others ...**Defendants**

**Notice to Defendant No:D23 and 24**

**D23:** Kotagasti Shaik Saleemaa, W/o Late Abdul Sattar, House Manager, residing at D.No. 10/300-19. Jamia Masid Street, Mandi Bazar, Bilal Nagar, Opp. To Ward Sachivalayam-16, Ward No. 18, Kadiri Town. Sri Satya Sai Dt.

**D24:** Kotagasti Shaik Baba Vali, S/o Late Abdul Sattar, business, residing at D.No. 9/88-70, Near Vasli Allah Masid, Bellary Compound, MPL Road, Kadiri Town. Sri Satya Sai Dt.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 22/04/2025వ తేదీ ఉదయం 10.30 గం॥లకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

**(By Order of the Court)**
**B.Vijaya Kumar, Advocate,**
**Ananthapuramu,Cell: 9440286003**



**RAYADURG MUNICIPALITY**
**e-PROCUREMENT - Tender Notice**

**Tender Notice No. 1/234/2025/E1 to 18/234/2025 /E1,Date: 09.04.2025**

| | |
|---|---|
| **Name of Scheme** | **General Funds** |
| No. of Works | **18 Nos.** |
| Total Estimated Amount | **49.40 Lakhs** |
| Bid Document Downloading Starting Date | 09.04.2025 @ 10:00 AM |
| Name and Address of Concerned Officer | Municipal Commissioner, Rayadurgam Municipality, Cell : 9849905858 |

Further details can be seen on e - procurement market place at https://tender.apeprocurement.gov.in.

**sd/- Commissioner, Rayadurgam Municipality**

